
# సస్పెన్స్ కథలు

## 'అజాద్'

## వింత ప్రేమికుడు-



అబ్బో ఎంత అసూయో ఆ దాసుగాడికీ, రంగన్న గాడికీ నేనంటే. ఈ ఉద్యోగంలో చేరినప్పట్నుంచీ అంతే వాళ్ళిద్దరూ. నన్ను ఏంచెయ్యాలా, ఎలా దెబ్బ కొట్టాలా అని ప్లాను వేస్తుంటారనే నా అనుమానం.

అసలు వాళ్ళకు అంత అసూయ దేనికంటే నాకు బోలెడంత మంది గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నారు. పదహారేళ్ళ పాపల దగ్గర్నుంచీ, నలభై ఏళ్ళ పాప తల్లుల వరకూ నా ప్రియురాళ్ళున్నారు.

ఎంతమందంటారా? నాకు మాత్రం ఏం తెలుసు? రోజుకొకరాయె. గత నాలుగేళ్ళనుంచీ ఇదే కార్యక్రమమాయె. నైట్ డ్యూటీలే ఎక్కువ నాకు. ప్రతి రాత్రీ వసంతరాత్రేనాయె. ఇక ఎంత మంది ప్రియురాళ్ళంటే ఏం చెప్పగలను? ఏ ఒక్క ప్రియురాలినీ రెండవసారి చూడనుగాక చూడను. అందువల్ల వెరైటీయే వెరైటీ లెండి.

మీరు నమ్ముతారో లేదోగానీ నేను చాలా సిన్సియర్ ప్రేమికుడిని. నా ప్రేమను గురించి నేనే డబ్బాలు కొట్టుకుంటున్నానని మీరు అపోహపడితే నేనేం చేయలేను. అసలు ఈ నా చరిత్రను మీరు చివరంటా చదివితే నా ప్రేమలోని నిజాయితీ గూర్చి మీకే తెలుస్తుంది.

నా మొట్ట మొదటి ప్రేమికురాలు రాజ్యలక్ష్మి. ఆమెకు అప్పుడు-అంటే నాలుగేళ్ళ మునుపన్న మాట-పదహారు సంవత్సరాలుంటాయి. ముఖంలో చెరగని చిరునవ్వు. యాపిల్స్‌లాంటి బుగ్గలు. ఆ బుగ్గలను మృదుసుతారంగా ముట్టుకున్నాను.

ఆమె అభ్యంతరం చెప్పలేదు.

అఫ్‌కోర్స్—

నా ప్రియురాళ్ళు ఏనాడూ నా చేష్టలకు అభ్యంతరం చెప్పలేదనుకోండి.

ఆ తర్వాత రాజీ బుగ్గల్ని ముద్దు పెట్టుకున్నాను. చిన్నగా కొరికాను. ఆమె కన్నులలోని కాంతి మరింత అధికమైందేమో అనిపించింది. చేతుల్ని నెమ్మదిగా ఆమె ఛాతీ వేపు పోనిచ్చాను.

ఈసారీ ఆమె అభ్యంతరం చెప్పలేదు.

అలాగే ఉండిపోయింది. చాలా సేపు ఆమె బంగారు ఉన్నతాలను స్పృశించాను. ముద్దు పెట్టుకున్నాను.

అయితే ఒక్క మాటండోయ్.

నేను విలక్షణమైన ప్రేమికుడినని ముందే చెప్పానుగదా. ఆమె శీలాన్ని మాత్రం పాడు చేయలేదు నేను. ఆమెనే కాదు, అన్ని వందలమందితోనూ అలాగే ప్రవర్తించాను.వారి శీలాలని ఎన్నడూ భంగం చేయలేదు.

అలాగని నన్ను నపుంసకుడనుకుంటున్నారా ఏమిటి కొంపదీసి. అలాంటిదేమీ లేదు. ఇంటి దగ్గర నాకు భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేనంటే ఎంతో ఇష్టం వారికి. ముఖ్యంగా నా భార్యకు అమిత ప్రాణం నేనంటే.

రాజీతో మొదటి అనుభవం తర్వాత మరో రోజు మరో అవకాశం వచ్చింది. తర్వాత ఇంకో

కటి... అలా అలా సాగి పోయింది నా ప్రేమ వ్యాపకం. ఇప్పుడూ అలాగే కొనసాగు తోంది.

కానయితే చిన్న చిక్కు వచ్చి పడింది మధ్య. దాసు, రంగన్నకు నేను చేస్తున్న పని నచ్చటం లేదు. తక్షణం ఆ వెధవ పనులు మానతావా లేక ఉద్యోగం పీకం చేయమంటావా అని బెదిరించారు.

అమ్మో. ఈ ఉద్యోగంపోతే ఏమన్నా ఉందా? బోడి జీతం డబ్బుల గురించికాదు నేనీ వెధవ ఉద్యోగం చేసేది? నా ప్రియు రాళ్ళతో జీవితం గడపడానికి.

నేను చేసేవి వెధవ పనులట! వాజమ్మ వెధవలు. తాతకానమ్మ పీతమీద పడేడ్చినట్టు వీళ్ళకి అంత దమ్ములేదుగానీ ఉత్త జలసీ మాత్రం చూపిస్తున్నారు.

అయినా నేను లెక్కచేయను లెండి వారిని.

"నా బ్రతుకు నాది, మీది మీదే, ఏంచేసుకుంటారో పొండి" అని ఎదురు తిరిగాను.

చూద్దాం ఏంచేస్తారో.

ఉద్యోగ సమయంలో పని బదులు ప్రేమ వ్యవహారాలు నడుపుతున్నానని ఫిర్యాదు చేస్తారా? చేయనీ.

ఈ రోజు చాలా హుషారుగా ఉంది నాకు.

కారణం!

గొప్ప కారణమేనండి మరి. మొదటిసారిగా ఈరోజు ఒక ప్రియురాలితో పూర్తి శృంగారం నడపబోతున్నాను.

నిన్నే వచ్చిందామె మా దగ్గ రికి.

ఆమెను చూడగానే నాకు మతిపోయింది. అంతటి అంద గత్తెను నేను జన్మలో చూడ లేనిక. అందంతోపాటు చాలా ఆకర్షణ వుందామెలో. సెక్స్‌పర మైన అహ్వానం ఆమె కళ్ళలో చాలా స్పష్టంగా వుంది.

ఎంతోమంది వస్తుంటారుగాని ఆమె లాంటిదాన్నింతవరకూ చూడలేదు.

ఇవాళ ఖచ్చితంగా ఆమెని అనుభవించి తీరాలి.

చాలా త్వరగా డ్యూటీకి హాజ రైయాను. సాయంత్రం ఆరిం టికి. రాత్రి పదివరకూ వెయిట్ చేశాను. ఒక్కొక్కరుగా అందరూ వెళ్ళిపోయారు. దాసు, రంగన్న కూడా వెళ్తూ వెళ్తూ నా వేపు అదోలా చూశారు. ఆ చూపుల్లో నాకు తెలియని అదేదో భావం ఉంది. నన్ను పురుగును చూసి నట్లు రోజూ చూస్తూనే ఉంటారు.

సరిగ్గా పదకొండు గంటలకి పెద్ద ఇనుప డోర్‌ను తెరుచుకుని మెల్లిగా లోపలికి వెళ్ళాను. చాలా పెద్ద రూం అది.

మరో పది నిముషాలలో ఆ సుందరి నేల మీద వెల్లికిలా పడుకుని నగ్నంగా, తన స్త్రీత్వాన్నంతా బిడియం లేకుండా నా కోసం సిద్ధం చేసి, అహ్వానం నిండుకున్న కళ్ళతో, నిండు శరీరంతో—

నేనిక ఉద్రేకాన్ని ఆపుకో లేక పోయాను. గబగబా బట్టలు విప్పదీసేసుకుని ఆమె మీద ఆకలిగొన్న సింహంలా పడ్డాను—

ఆనంద సాగరపు అద్భుత మైన లోతుల్లో నన్ను నేను ముంచేసుకుని నా జీవితాన్ని సార్థకం చేసుకోవాలన్న తప నతో—

ఇంత వరకూ ఏ స్త్రీకి ఇవ్వ నంత స్థానాన్ని నా హృదయంలో ఇవ్వక తప్పదన్న నిర్ణయంతో ఆమె నగ్నత్వాన్ని ఆస్వాదించ టం ప్రారంభించానో లేదో—

దఢాల్న ఇనుప తలుపు తెరుచుకుంది.

బిల బిల లాడుతూ నలుగు రైదుగురు లోపలికి వచ్చేశారు.

దాసు, రంగన్న అసహ్యం నిండిన కళ్ళతో చూడసాగారు నన్ను. ఆ వచ్చిన కొత్త

వాళ్ళిద్దరూ పోలీసులు. మరొ కాయన మా ఇన్‌ఛార్జి డాక్టర్.

ముగ్గురూ విభ్రాంతిగా చూస్తు న్నారు నన్ను.

బహుశా తాము చూస్తోంది కలో నిజమో తెలియటంలేదు గాబోలు. ఎలా తెలుస్తుంది? అసలు మధురానుభూతి అంటే ఏమిటో వారికి తెలిస్తేగదా?

దాసు, రంగన్న నా మీద పడి ఒక్కలాగు లాగేశారు పక్కకి.

నా బంగారు ప్రేయసిని తల వేపు ఒకరు, కాళ్ళ వేపొకరు పట్టుకుని లేపారు. పక్కనే డజన్ల సంఖ్యలో వున్న ఇనుప బీరువాల వంటి డ్రాయర్స్‌లో ఒక దాన్ని నిలువునా బయటకు లాగి ఆమెను అందులో పడేశారు. ఆమె మెడకున్న నంబరును నోట్ చేసు కుని డ్రాయర్‌ను మళ్ళీ క్లోజ్ చేసేసి ఆ నంబరును బయట రాశారు.

ఏం రాస్తారు నా బొంద? శవం నంబర్ నాలుగనో, తొంభై అనో రాస్తారు. అంతేగదా. ఆమె లోని అద్భుత లక్షణాలను రాయ గలరా? బడుద్ధాయిలు. వీళ్ళ వల్ల ఏమవుతుంది?

చవటలు.

ఆ తర్వాత జరగవల్సిన పనులన్నీ చకచకా జరిగి పోయాయి.

నన్ను పోలీసులు అరెస్టుచేసి శవాలతో సంభోగిస్తున్న ఓ ఉన్మాదిగా పెద్ద పిచ్చాసుపత్రిలో చేర్పించారు.

శవాలట శవాలు ఇడియట్స్. ఆడది బ్రతికినా, మరణించినా ఆమె అందం ఎటు పోతుంది? వాళ్ళను శవాలనటానికి అసలు నోళ్ళెలా వస్తాయో వాకికి?

అదేదో జబ్బట నాకు—ఏంటది? ఆఁ! నెక్రోఫీలియా అట. పిచ్చి వెధవలు. నాకు పిచ్చేమిటి?

వాళ్ళు చెప్పినవన్నీ నిజమను కుందో ఏమిటో నాకు మందులివ్వ డానికి వచ్చే నర్స్ నా దగ్గరికి రావడానికే తారుకుంటోంది.

ఇక్కడికంటే నాకు పాత చోటే బావుంది.

ఆ మార్గ్ (శవాల గది) ఆఫీసులో ఉద్యోగం చాలా బావుం డేది. ఇక్కడ్నుంచి ఎలాగయినా తప్పించుకుని మళ్ళీ అక్కడికే వెళ్ళిపోవాలి. ఆ వాచ్‌మన్ ఉద్యోగంలో చేరాలి.

ఎలా? ఎలా?

ప్లీజ్. మీరైనా చెప్పరూ?

ప్లీజ్!! •




నూతన యవ్వనం పొందండి! సంతాన వంతులు కండి. చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అనంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

**"క్యాంపులు"**: ప్రతి ఆదివారం **'భీమవరం'** షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6-30 గం. వరకు. ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో **'రాజమండ్రి'** **హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.**

# డా॥ డి. మార్కండేయులు

**ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్**

**పార్కురోడ్, గుడివాడ - 521301**

**ఫోన్స్ : 522 & 540**